క్లుప్తంగా

ఆశావర్కర్లకు నియామక పత్రాల అందజేత


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు పీహెచ్‌సీ పరిధిలో పని చేయడానికి ఇద్దరు ఆశా వర్కర్లకు ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నియామక పత్రాలను గురువారం అందజేశారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని ఆశా వర్కర్లు భీమక్క, సునీతమ్మకు సూచించారు. అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నివాసంలో ఆశా వర్కర్లు శాలువా కప్పి పుష్పగుచ్ఛ అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచు బీవీ లారాణి, ఎంపీటీసీలు, నాయకులు డి.వెంకటేశులు, శివగౌడు, గంగన్న, డిష్ వెంకటేశులు, ఫణ్ముఖగౌడు, నల్ల సుంకన్న,పాట్లి సుంకన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బెళుగుప్ప: మండలంలోని జీడిపల్లిలో శుక్రవారం ఉదయం 9.00 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ పెద్దన్న, జెడ్పీటీసీ మమత, ఎంపీటీసీ ప్రభావతి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

భంభంస్వామి జీవసమాధిని తాకిన సూర్య కిరణాలు


భంభంస్వామి జీవసమాధి, చిత్రపటాన్ని తాకిన సూర్యకిరణాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని భంభంస్వామి దర్గాలో భంషేక్ అబ్దుల్‌స్వామి జీవసమాధిని సూర్య కిరణాలు తాకిన అద్భుత దృశ్యం గురువారం ఉదయం 6.45 గంటల ప్రాంతంలో కనువిందు చేసింది. భక్తులు మాట్లాడుతూ పది నిమిషాల పాటు సమాధితోపాటు చిత్రపటాన్ని తాకిన సూర్యకిరణాల దృశ్యం తన్మయానికి గురి చేసిందన్నారు. భక్తులు ఆ దృశ్యాన్ని తిలకించి పూజలు, ఫాతెహ పఠించి మొక్కులు తీర్చుకున్నారు

ఘనంగా సీతారాముల కల్యాణం


సీతారామ కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం సీతారాముల కల్యాణాన్ని ప్రధాన అర్చకుడు అనీల్‌కుమార్‌స్వామి ఆధ్వర్యంలో వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామున ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పుష్పాలతో అలంకరణ చేసి పూజలు చేపట్టారు. అనంతరం ఆలయంలో సీతాముల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కొలువు తీర్చారు. వేద మంత్రాల మధ్య స్వామి కల్యాణాన్ని ఆలయ అర్చక పండితులు కనుల పండువలా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

10న ఆలయ నిర్మాణానికి భూమిపూజ


మాట్లాడుతున్న కుర్ని సంక్షేమ సంఘం నాయకులు

ఉరవకొండ: స్థానిక రేణుమాకుపల్లి రహదారి వద్ద మేజర్ పంచాయతీ కేటాయించిన స్థలంలో ఈ నెల 10న నీలకంఠేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు కుర్ని సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. స్థానిక దేవాంగ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ కుర్నికుల ఆరాధ్యదైవం నీలకంఠేశ్వస్వామి ఆలయ నిర్మాణానికి భారీ ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల 10న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చేతుల మిదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి పట్టణానికి చేనేత వర్గాలు, కుర్ని కులస్తులు కావాలన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

- వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పూజలు, ఊరేగింపు
- మొక్కులు తీర్చుకున్న కాపు భారతి, మెట్టు గోవిందరెడ్డి, పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: పట్టణంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్సవాలు మిన్నంటాయి. ఆలయంలో రుక్మిణి, సత్యభామ దేవరులతో సంతాన వేణుగోపాలస్వామికి సంకల్ప ఫల పంచామృతాభిషేకం, వేణుగోపాలస్వామి భక్తబృందంచే శ్రీమత్ భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రముల పారాయణం, కృష్ణనామ సంకీర్తనల ఆలాపన చేపట్టారు. ఉదయం 11 గంటలకు ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంపై స్వామి ఉత్సవ విగ్రహం ఊరేగించారు. ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు తహసీల్దార్ రోడ్డు, పాత బస్టాండ్, లక్ష్మీబజార్, కణేకల్లు రోడ్డు మీదుగా ఆలయానికి చేరుకుంది. మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం, సాయంత్రం శారద సన్నిధి, భక్త బృందంచే కృష్ణ భజనల నామ సంకీర్తన, సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం, పల్లకిసేవ కార్యక్రమాలు జరిగాయి. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

మొక్కులు తీర్చుకున్న ప్రముఖులు, ప్రజాప్రతినిధులు

పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహసీల్దార్ మారుతి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్ హాజరై కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఉట్టి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో కలిసి ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలక్ష్మి, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి ఎం.నాగరాజు, కోశాధికారి నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శివకుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


రాయదుర్గంటౌన్: వేణుగోపాలస్వామి ఆలయంలో గోపూజ చేసి మొక్కులు తీర్చుకుంటున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి


రాయదుర్గంటౌన్: ఉట్టికొడుతున్న చిన్నారులతో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

ఆకట్టుకున్న చిన్నారుల కృష్ణ, గోపికల వేషధారణ

రాయదుర్గం పట్టణంలోని సరస్వతీ శిశుమందిరంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన గోపిక, కృష్ణ వేషధారణ, నృత్యాలు ఆకట్టుకున్నాయి. వేడుకల సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు పొరాళ్ల ధనార్జున, కార్యదర్శి తుకారాం, కమిటీ సభ్యులు గిరిధర్, నీలకంఠ, హెచ్‌ఎం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు, లింగదహాళ్ గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నేమకల్లు గ్రామంలో యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం ట్రాక్టర్‌పై శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఏర్పాటు చేసి డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. పిల్లలు శ్రీకృష్ణుడు గోపికల వేషధారలో ఆకట్టుకున్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రం, ఎర్రంపల్లి గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను యాదవులు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి విగ్రహాలను ఆయా గ్రామాల్లో ఊరేగించారు. శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి.

కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి

కంబదూరు: మండలంలోని కురాకులపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని గురువారం శ్రీకృష్ణుడికి పూలతో ప్రత్యేక అలంకరణ,అభిషేకాలు,పూజలు చేపట్టారు. కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ హాజరై పూజలు నిర్వహించారు. తర్వాత మంత్రి అక్కడ ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన ఉట్టిని కొట్టి సందడి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ రామ్మోహన్, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, వైస్ ఎంపీపీ బీమేష్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు రామచంద్రప్ప, నాగరాజు, ప్రభాకర్, నరసింహులు, వీర పాపన్న, గోపాల్, గంగన్న,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


కంబదూరు: ఉట్టి కొదుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

శ్రీకృష్ణ ఆలయంలో పూజలు

ఉరవకొండ: స్థానిక శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామికి అభిషేకం, మహామంగళహారతి, కుంకమార్చన, దీక్షాహోమం కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు.

శెట్టూరు: మండలంలోని శెట్టూరు, యాటకల్లు, అడవిగొల్లపల్లి, బచ్చేహళ్లి, కనుకూరు, కంబాలపల్లి గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం, అడవిగొల్లపల్లి, మంగంపల్లిలో కృష్ణుని వెండి విగ్రహాన్ని ఊరేగించారు. యాదవులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.


రాయదుర్గంటౌన్: శిశుమందిరంలో చిన్నారులు కృష్ణ, గోపికల వేషధారణ


బొమ్మనహాళ్:నేమకల్లులో శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


ఉరవకొండ: అలంకరణలో శ్రీకృష్ణ మూలవిరాట్

వధూవరులకు ఆశీర్వాదం


వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ తలారి రంగయ్య తదితరులు

రాయదుర్గంటౌన్: వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి తనయుడు మహీధర్‌రెడ్డి–శైలజ వివాహం ఇటీవల జరగ్గా గురువారం పట్టణంలోని స్వగృహానికి ఎంపీ తలారీ రంగయ్య వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ నాగరాజురెడ్డి, కౌన్సిలర్లు గౌని లావణ్య, పైతోట సంజీవ్ప, శ్రీనివాసరెడ్డి, నాయకులు కళ్యాణదుర్గం తిప్పేస్వామి, వసంతరాజులు, ఎస్‌టీ సిద్దప్ప, పాటిల్ వెంకట్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు గౌని శ్రీరామిరెడ్డి, పొరాళ్ల శివకుమార్, రామాంజనేయులు, లక్ష్మీరెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్చెల్సీపై పైపుల ధ్వంసం


పైపులు ధ్వంసం చేస్తున్న లస్కర్లు

బొమ్మనహాళ్: తుంగభద్ర ఎగువ (హెచ్చెల్సీ) కాలువ నుంచి నీటిని అక్రమంగా వాడుకుంటున్న రైతులకు సంబంధించిన పైపులను కణేకల్లు సబ్ డివిజన్ హెచ్చెల్సీ అధికారులు గురువారం సిబ్బందితో ధ్వంసం చేయించారు. డీఈఈ మద్దిలేటి ఆధ్వర్యంలో బొమ్మనహాళ్ మండలంలోని మైలాపురం, డి.హీరేహాళ్ మండలంలోని నాగలాపురం, చెర్లోపల్లి తదితర గ్రామాల శివారులో హెచ్చెల్సీ కాలువకు వేసిన దాదాపు 70 పైపులను ధ్వంసం చేశారు. పైపులు వేసుకుని నాన్ ఆయకట్టుకు జలచౌర్యానికి పాల్పడుతున్నారని, అందుకే పైపులు ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. హెచ్చెల్సీ నుంచి పైపులు వేసుకుని అక్రమంగా నీటిని వాడుకుంటున్నారని , దీంతో ఆయకట్టుకు నీరు సరిపోవడం లేదని హెచ్చెల్సీ డీఈఈ మద్దిలేటి తెలిపారు.

సహకార వ్యవస్థలో గణనీయ మార్పులు

ఉరవకొండ: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సహకార సంఘాల వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చారని, వాటి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం అనంతపురంలోని ఏడీసీసీ బ్యాంకు సమావేశ భవనంలో ఉరవకొండ నియోజకవర్గ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చైర్మన్లు, సీఈఓలతో ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, బ్యాంకు సీఈఓ రామ ప్రసాద్, డీజీఓ సునీత ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బ్యాంకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని విడపనకల్లు, కూడేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నష్టాల బాటలో నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం వీటిని అభివృద్ధి చేసి, లాభాల్లోకి తీసుకొచ్చేందుకు పాలకవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. నష్టాల్లో ఉన్న ఆయా సంఘాలను లాభాల్లో తెచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రైతులకు విరివిరిగా పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలతో పాటు సొసైటీ ఆధ్వర్యంలో ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల వ్యవసాయ అవసరాల కోసం ఇతర వాణిజ్య బ్యాంకులతో పోటీపడి రుణాలు మంజూరు చేయాలన్నారు. త్వరలోనే సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్, డీజల్ బంకులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పీఏసీఎస్ చైర్మన్లు తేజోనాథ్, వడ్ల షేక్షావలి, శివలింగప్ప, సుధీర్‌రెడ్డి, శ్రీరాములు, నరేంద్రరెడ్డి, శ్రీనివాసులు, గంగాధర్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ


హాజరైన పీఏసీఎస్‌ల చైర్మన్లు, సీఈఓలు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే జగనన్న లక్ష్యం

కుందుర్పి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. గురువారం తెనగల్లు గ్రామంలోని జగనన్న నూతన కాలనీలో పక్కా ఇళ్ల నిర్మాణం కోసం స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయం పాలన సాగిస్తున్నారన్నారు. సేవే పరమావధిగా పనిచేస్తూ ప్రజాదరణ పొందిన సీఎంపై ప్రతి పక్ష నేత చంద్రబాబు ఓర్వలేక నిరాధమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. అమ్మ ఒడి పథకం తీసుకువస్తే రాష్ట్రం మరో శ్రీలంకగా మారుతుందన్న పెద్దమనిషి చంద్రబాబు.. కళ్యాణదుర్గం సభలో తాను అధికారంలోకి వస్తే ప్రతి ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉన్నా అందరికీ పథకం వర్తింపజేస్తానని చెప్పడం వచ్చే ఎన్నికల్లో కేవలం ఓట్లు దండుకోవడం తప్పా మరేమీ లేదన్నారు. చంద్రబాబు ఉత్తుత్తి హామీలు నమ్మి మోసపోవద్దని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సింగిల్‌విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుర్రం లింగప్ప, సర్పంచులు వరలక్ష్మి, మహాదేవమ్మ, మమత, మారుతేశ్వరి, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, నాయకులు కలిగొలిమి నాగరాజు, బొమ్మలింగ, తిప్పేస్వామి, రామూర్తి, అతావుల్లా, శ్రీనివాసులు, రామిరెడ్డి, ఆర్‌ఎంపీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మండలంలోని తెనగల్లు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేస్తున్న మంత్రి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మండల కేంద్రమైన కుందుర్పికి చెందిన సీనియర్ టీడీపీ నాయకురాలు సజ్జల రుద్రమ్మ, ఆమె కుమారుడు మంజునాథ్ తదితరులు మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

రాయదుర్గం రూరల్:ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ అన్నారు. మండలంలోని డి.కొండాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన అధ్యక్షతన ఉపాధ్యాయులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ భావిభారత పౌరులను తీర్చిదిద్దే సువర్ణావకాశం కేవలం ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సంతృప్తి ఏ వృత్తిలోనూ ఉండదన్నారు. ఉపాధ్యాయులు ఉన్నతంగా విద్యాబోధన చేసి, ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు గడించాలన్నారు. అనంతరం విద్యాభివృద్ధిలో విలువైన సేవలందించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, సోషల్ , భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్యాంసన్, భాగ్యలక్ష్మిని పాఠశాల తరపున ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజనేయులు, చిత్రయ్య, ఎర్రిస్వామి, ఖలందర్, స్వర్ణలత, రోషయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానించిన హెచ్‌ఎం విశ్వనాథ్

ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించాలి

గుమ్మఘట్ట: ఉన్న ఊరిలోనే ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీఓ నరసింహమూర్తి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పనులు చేయిస్తూ కూలీలకు రోజుకు 272 కూలి పడేలా చూడాలన్నారు. కూలీలు అడిగిన వెంటనే పనులు కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉదన్నారు. అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సురేష్, ఈసీ అంజన్ కుమార్, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ ఖలంధర్, టెక్నికల్ అసిస్టెంట్లు మల్లికార్జున, సర్మస్, కృపాల్, జ్యోతి, దేవక్క తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి

రాయదుర్గం: బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గద్దల నాగభూషణం, జిల్లా ఇన్‌చార్జ్ కొత్తూరు లక్ష్మీనారాయణ సూచించారు. పట్టణంలోని ఎన్జీఓ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. పార్టీని గడప గడపకూ తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు. బూత్‌స్థాయి నుంచి మండల, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటుకు కృషి చేద్దామన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బలోపేతానికి పార్టీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం ఇన్‌చార్జ్ ఉలిగప్ప, నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు గంగాధర్, కన్వీనర్ ఖరీం, మహిళా అధ్యక్షురాలు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాయదుర్గంటౌన్: పురపాలక సంఘాల్లో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం డిమాండ్ చేశారు. గురువారం రాయదుర్గం పురపాలక సంఘంలోని కార్మికులు, సీఐటీయూ నాయకులతో కలిసి ఆయన జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో చర్చించారు. రాయదుర్గం పురపాలకసంఘంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. పనిముట్లు, యూనిఫాం, సబ్బులు, చెప్పులు సక్రమంగా సరఫరా చేయాలన్నారు. రెగ్యులర్ పారిశుధ్య కార్మికులకు సరెండర్ లీవులు, జీపీఎఫ్ అకౌంట్లు ప్రారంభించాలని, క్లాప్ ఆటోలకు ప్రత్యేక డ్రైవర్లు నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సమస్యలు వివరిస్తున్న దృశ్యం

వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం

గుమ్మఘట్ట: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం మహిళలకు ఓ వరంలా మారిందని కలుగోడు సర్పంచ్ కవిత, ఎంపీటీసీ సభ్యురాలు మారెక్క తెలిపారు. మండలంలోని రంగచేడు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కిట్లను అందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులను సక్రమంగా వినియోగించుకుని ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలన్నారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం కిట్లను అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు మూడు కిలోల బియ్యం , రెండు కిలోల రాగిపిండి, కిలో కందిపప్పు, 250 గ్రాముల కర్జూరం ,15 కోడిగుడ్లు , రెండున్నర లీటర్ల పాలు, కిలో అటుకులు బెల్లం,చిక్కీలు, పామాలిన్ అరకిలో బయోమెట్రిక్ ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా అందిస్తున్నట్లు వారు తెలిపారు.


సంపూర్ణపోషణ పథకం కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

యువత దేశాభివృద్ధికి తోడ్పడండి

ఉరవకొండ(కూడేరు): యువతతోనే దేశభక్తిని పెంపొందించుకుని దేశాభివృద్ధికి తోడ్పాడాలని తెలుగు రాష్ట్రాల ఎన్‌సీసీ జనరల్ డిప్యూటీ డైరెక్టర్ వీఎంరెడ్డి ఎన్‌సీసీ క్యాడేట్లకు పిలుపునిచ్చారు. గురువారం రెండో రోజు కూడేరు మండలంలోని ఎన్‌సీసీ నగర్‌లో జరుగుతున్న సీఏటీసీ–6వ ఆంధ్ర బెటాలియన్ శిక్షణ తరగతులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడే నేర్పించే ప్రతి అంశం మీ బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తోందన్నారు. కార్యక్రమంలో కర్నల్ గ్రూప్ కమాండర్ రమేష్, ప్రణాళిక, సహకారం అసిస్టెంట్ డైరెక్టర్ సంజయ్‌గుప్తా, క్యాంపు కమాండర్ సందీప్‌ముద్ర, అనంతపురం, కర్నూలు, నంద్యాల, పుట్టపర్తి జిల్లాలకు చెందిన క్యాడెట్లు పాల్గొన్నారు.

బీమాతో జీవితానికి ధీమా

రాయదుర్గంటౌన్: బీమాతో జీవితానికి భరోసా, ధీమా లభిస్తాయని తహసీల్దార్ మారుతి అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయంలో సీనియర్ బ్రాంచి మేనేజర్ మల్లికార్జునయ్య అధ్యక్షతన జీవిత బీమా వారోత్సవాల ముగింపు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ హాజరై మాట్లాడారు. అంతకుముందు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, పోటీల్లో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అసిసెంట్ బీఎం విశ్వనాథ్, డీఓలు రవికుమార్, శ్రీనివాసులు, ఆఫీసర్లు ప్రమీలమ్మ, రోజావతి, పద్మావతి, ఏజెంట్లు పాల్గొన్నారు.